1.3.1997 10 పేజీలు | సంపుటి:69 సంచిక:9 | విడిప్రతి రూ.0.25పై | Phone: 27354 | Regd. No. HNL 18 | స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపాదకులు: నెల్లూరు శ్రీరామమూర్తి

ఉచితంగా పొందండి
మీకోసం ఈ అవకాశం
కల్కి ఏజన్సీస్
13/37, వేమగుంటవారి వీధి,
మండపాల వీధి, నెల్లూరు
3 జార్ మిక్సీతో పాటు 1975 రూ.లకే 11 వస్తువులు ఉచితంగా పొందండి. కేవలం 1580 రూ.లకే మీరు కోరిన ISI గ్యాస్ స్టవ్‌తో పాటు 6 వస్తువులు పొందండి.
పూర్తి గ్యారంటీ, నాణ్యత
.... మా హామీ ....

# జమీన్ రైతు

N.V. REDDY
Fashion Care
నేటి నారీమణులకు
వినూత్న అవకాశం
మీరు ఆర్డరు ఇచ్చిన 2 రోజులలో తయారుచేసి ఇవ్వగల ప్రత్యేక ఫ్యాషన్ కేర్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ మరియు లేడీస్ టైలరింగ్ మా ప్రత్యేకత. వివరాలకు
N.V. రెడ్డి ఫ్యాషన్ కేర్
(1) A.C. Complex, Opp. Cloth Market, Achari St., Nellore
(2) Sirimalli Dresses Upstairs, Kapu Street, Nellore-1

నె ల్లూ రు జి ల్లా ప్ర త్యే క సం చి క

### అందరి మెప్పు పొందుతున్న చంద్రబాబు!

# నియంతగా ప్రవర్తిస్తున్నా వళ్లలిసేలా శ్రమిస్తున్నాడు!



అంతస్తుల తారతమ్యాలు విస్మరించి, అందర్నీ ఒప్పించి, ఒకటైన అపూర్వ ప్రేమికుల జంట! ప్రియాంక, రాబర్ట్ వధేరాలు

రానున్న మూడు సంవత్సరాలూ అభివృద్ధి కార్యక్రమాలు తప్ప, రాజకీయ కార్యకలాపాలు లేకుండా చూస్తానన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు! ఈ మాట పెదవుల చివరి నుంచి వచ్చిందో లేక మనసులోపలి పొరలలో నుంచి ఉద్భవించిదో తెలియదు కాని - అత్యద్భుతమైన మాట ఇది. రాజకీయ వాదులందరూ రాజకీయాలు ప్రక్కన పెట్టి ఒక పదేళ్లు విశ్రాంతి తీసుకోగల్గితే ఈ దేశం ఏ అమెరికా, రష్యాల సాయం లేకుండానే ఆకాశమంత ఎత్తుకు ఎదిగి పోతుంది. చంద్రబాబుకు అంత మంచి ఆలోచన కల్గినందుకు అభినందించాలి.

తనవి వట్టి మాటలు కావని, గట్టి చేతలేనని నిరూపించు కోవడానికి ఏకంగా ఒక ఏడాది పాటు తాను పని చేయబోయే తీరును సూచిస్తూ ఒక క్యాలండర్ విడుదల చేశారు. రోజుకు సగటున రెండు ప్రభుత్వ విభాగాల పని తీరును ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షించడం ఈ క్యాలండర్ సారాంశం. ఆయా ప్రభుత్వ విభాగాలు సమావేశాలకు వచ్చేటప్పుడు కాగితాల కట్టలు, ఫైళ్ల దొంతరలు కాకుండా కంప్యూటర్ ఫ్లాపీలు, స్లైడ్‌లు తేవాలని ఆదేశించారు ముఖ్యమంత్రి. ఇప్పటి వరకు సమావేశాలంటే రిపోర్ట్‌లు తయారు చేయడం వరకే అలవాటు పడిపోయిన అధికార్లు ఈ మార్పును సతాయించు కోలేక పోతున్నారు.

ఆయా విభాగాలలో ఉద్యోగుల సంఖ్య ఎంత, ఎన్ని ఫైళ్లు పరిశీలించారు, ఎన్ని పెండింగ్‌లో వున్నాయి, వారి లక్ష్యమేమిటి, నిధుల రాబడి ఎంత, ఖర్చు ఎంత, ఏఏ పథకాలు చేపట్టారు, వాటి అమలు తీరు ఎట్లా ఉంది, ఒక్కొక్క ఉద్యోగి సరాసరిన ఎన్ని ఫైళ్లు పరిష్కరిస్తున్నారు. తదితర వివరాలన్నీ అడుగు తున్నారు ముఖ్యమంత్రి. వాటన్నిటినీ కంప్యూటర్‌కి ఫీడ్ చేసి, క్షణాలలో విశ్లేషించి, టకటకా ప్రశ్నలడిగేస్తుంటే సమాధానాలు చెప్పలేక ఉక్కిరి బిక్కిరై పోతున్నారు అధికారులు.

చంద్రబాబు పనితీరు - ఒక ప్రభుత్వాధి నేతగా కంటే, ఒక పెద్ద వ్యాపార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వలె వుంది. తన వ్యవహారాలన్నిటికీ కంప్యూటర్‌పై ఆధార పడుతున్నారాయన. అది లేనిదే క్షణం గడవని పరిస్థితి వచ్చేసింది. ఈ సమీక్ష సమావేశాల వల్ల చంద్రబాబుకు లభిస్తున్న ప్రధాన ప్రయోజనం - మొత్తం పరిపాలనపై పట్టు. రాష్ట్రంలో ఏమూల ఏమేమి జరుగు తున్నదనే

కొరవ 7 పేజీలో

# బైపాస్ రోడ్డును స్వాహా చేసేస్తున్న భూబకాసురులు!

నెల్లూరు మినీ బైపాస్ రోడ్డు సమస్తాన్నీ కబ్జాక్రమించిన వెలగ పండు చందంగా ఆరగిం చేస్తున్నారు రాజకీయ వాదులు. ఆత్మకూరు బస్టాండు కూడలి నుంచి పిడబ్ల్యుడి ఆఫీసు సెంటర్ వరకు ఒక్క అంగుళం వదల కుండా ఆక్రమించి పారేస్తున్నారు. కేవలం రాజకీయ అరాచకత్వంతో జరిగి పోతున్న ఈ దుర్మార్గ ఆక్రమణలను నిస్సహాయంగా చూస్తూ వుండిపోతున్నారు మునిసిపల్, నేషనల్ హైవేస్ అధికారులు. ఈ బైపాస్ రోడ్డుకు స్థలం సేకరించ డానికి పదేళ్ల క్రితం ఆనాటి అధికారులు పడిన అవస్థ, తీసుకున్న కఠిన చర్యలు ఒక్కసారి గుర్తు చేసుకొంటే - ఇప్పుడు జరుగుతున్న దుర్మార్గాన్ని సహించడం క్షంతవ్య మన్పించదు.

అధికారులు
నిస్సహాయంగా
చూస్తుండి పోతుంటే -
రాజకీయ వాదులు
అంగుళం అంగుళం
ఆక్రమించేస్తున్నారు!
ఈ దుర్మార్గం
ఆపకుంటే బైపాస్
రోడ్డు ఏర్పడీ దండగే!

ఆత్మకూరు బస్టాండు నుంచి పిడబ్ల్యుడి ఆఫీసు వరకు కొన్ని వందల గుడిసె లుండేవి అది వరకు. రెండు లారీలు ఎదురెదురు పోవడానికి కూడా వీలు లేనంత ఇరుకుగా వుండేదా రోడ్డు. జెమ్స్ గార్డెన్ చుట్టూ మెకానిక్ షాప్ లుండేవి. ఈ గుడిసెల వారందరినీ అమిత కష్టంతో అక్కడి నుంచి తరలించి ఎన్టీఆర్ నగర్‌లో ఇళ్ల స్థలాలు చూపించారు. దాన్ని నివాస యోగ్యం చేయడానికి 3 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు పెట్టింది మునిసిపాలిటీ. మెకానిక్ షెడ్లన్నిటినీ ఆటో నగర్‌కు తరలించ డానికి కూడా ఇంచు మించు అంతే ఖర్చు చేయవలసి వచ్చింది. ఇంత కష్టపడినా వంద అడుగుల వెడల్పు రోడ్డు ఏర్పర్చడం కనాకష్టమైంది.

అది పేరుకు బైపాస్ రోడ్డే కాని - వాస్తవంలో ఇంటర్నల్ రోడ్డు క్రిందే లెక్క. నగరం మధ్యలో,

కొరవ 7 పేజీలో

## నెల్లూరీయులకు వేసవిలో ఉపశమనం

(నెల్లూరు, తే28ది) పట్టణంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ సాధనాల వాణిజ్య సంస్థ 'నిర్మల ఏజన్సీస్' వారిని చల్లదనానికి మారుపేరైన సింఫోని ఎయిర్ కూలర్స్‌కు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ఆథరైజ్డ్ హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్‌గా నియమించిన సందర్భంగా అధినేత శ్రీ సింగారెడ్డి నరశింహారెడ్డిని కలిసినప్పుడు, నెల్లూరీయులకు వేసవిలో ఊరట కలిగించే ఓ చక్కని ఆఫర్ ఇస్తున్నట్లు ప్రకటించారు.

భారత దేశంలో ఎయిర్ కూలర్ల నాణ్యతలో ఖ్యాతి గడించిన సింఫోని వారి ఎయిర్ కూలర్లపై, ఉత్పత్తి దారులు కేవలం శీతాకాలం వరకే పరిమితమయ్యే విధంగా రూ.600/- Discountను వేసవిలో కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇది నిజంగా, కూలర్లుకొనే ప్రతి ఒక్కరికి ఓ చక్కని అవకాశం. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

భారత దేశంలో గృహోప కరణాల విభాగంలో అనతి కాలంలో అనల్ప పేరు ప్రఖ్యాతులు గడించిన మహారాజా వారి వివిధ ఉత్పత్తులకు 'నిర్మల ఏజన్సీస్' వారిని నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్‌గా నియమించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, పలు రేట్లలో వివిధ మోడల్‌లలో లభించే ఏ మహారాజా మిక్సీ కొన్నప్పటికీన్నీ ఒక హాట్‌స్ కుక్కర్‌ను బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలియ పరిచారు. ఈ రెండు పథకాలను వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

## గ్రాండ్ బుక్ ఎగ్జిబిషన్ & సేల్

నెల్లూరు టౌన్‌హాలులో
**7.3.97** నుండి **13.3.97** వరకు
ప్రతి రోజూ ఉదయం **10** గంటల నుండి
రాత్రి **9** గంటల వరకు

అన్ని వయస్సుల వారికి ఆసక్తి కల్గించే వివిధ రకములైన పుస్తకాలు, విజ్ఞానం, వినోదం, జంతువులు, గార్డెనింగ్, కుక్కరీ, బాటని, జువాలజీ, హిస్టరీ, జాగ్రఫీ, ఫిక్షన్, వాల్డ్‌డెస్నీ కామిక్స్, కంప్యూటర్, జి.ఆర్.ఇ., జి.మేట్, టోఫెల్, మొదలైన 4 వేలకు పైగా ఇండియా మరియు ఫారెన్ రకాలు కలవు.

అందరికీ స్వాగతం.

# జిల్లాలో తెలుగుదేశానికి ఎదురేలేదని నిరూపితమైంది!

జిల్లాలో జరిగిన పంచాయితీ ఉప ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ తన పలుకుబడి నిరూపించు కొన్నది.

పొదలకూరు జెప సభ్యత్వ స్థానం అన్నిటిలోకి ప్రతిష్టా కరమైనది. స్వర్గీయ నువ్వుల వెంకట రత్నం నాయుడు కోడలు శ్రీమతి మంజులను సైకిలెక్కి గెల్పించారు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు గారు; తన పరిధిలోని గ్రామాలను దుర్భేద్య రాజకీయ దుర్గాలుగా మార్చడంలో

**పంచాయితీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు తమ తడాఖా చూపారు!**

లక్ష్మయ్య నాయుడు ఎంత గొప్పగా సఫలీకృతుడౌ తుండేదీ ఈ ఎన్నిక నిరూపించింది. తన గ్రామాలలో ఇతరులకు ప్రవేశం కూడా లేకుండా చేసి, ఓటర్లను ఒక నియంత్రపాలి శాసించా రాయన.

తన ప్రాంతం కాకపోయినా; తన ప్రభావం లేక పోయినా మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాత్రం ఆఖరు క్షణం వరకు పోరాడా రిక్కడ. నేదురుమల్లి అనే గ్రామంలో ఏజంటు కూడా లేని దుస్థితి ఏర్పడిందని తెలిసి – తానే వెళ్లి కూర్చున్నా రాయన. ఎమ్మెల్యే లక్ష్మయ్య నాయుడుగారు ఏ బలవర్ధక టానిక్‌లు త్రాగించారో తెలియదు కాని – ఆ గ్రామస్తులు రామనారాయణ రెడ్డిపై సైతం దూకుడుగా వచ్చారట. ఆ వార్త పరిసర గ్రామాలకు ప్రాకి వందల సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆ గ్రామం పైకి దండెత్తి రావడంతో – పరిస్థితి సర్దుబా టైంది.

ఎన్టీఆర్ తెలుగు దేశం అభ్యర్థిగా తన భార్య శ్రీమతి అంకమ్మను నిల్పిన రావుల అంకయ్య గౌడ్‌కు తీరని పరాభవం ఎదురు కావడం ఈ ఎన్నిక విశేషం. ఈ ప్రాంతంలో ఆయనకు వ్యక్తిగత పలుకుబడి ఎక్కువని ; ఆయన నియంత్రణలో 13 వేల వరకు ఓట్లున్నాయని ఒక అభిప్రాయం వుండేది. ఇప్పుడది పటా పంచలై పోయింది. ఆ షాక్ తట్టుకోలేక – తనకు తానుగా రాజకీయ సన్యాసం స్వీకరిస్తున్నట్లు ప్రకటించే రాయన.

ఈ ఎన్నికతో కొమ్మి లక్ష్మయ్య నాయుడు గారి అంతస్తు ఒక మెట్టు పెరిగింది.

* * *

పూడిపర్తి ఎంపిటిసి, ఈదగాలి సర్పంచ్ పదవులు రెండూ తమ పార్టీ హస్తగతం చేశారు ఐదు శాఖల మంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి. ఈ రెండు వూళ్లలో చంద్రమోహన రెడ్డికి వ్యక్తిగతంగా కాని, పార్టీ పరంగా తెలుగు దేశానికి కాని ఏ మాత్రం బలం లేదు. అవి రెండూ వేమారెడ్డి శ్యామ సుందర రెడ్డి కుటుంబీకుల స్థావరాలు. అది తెలిసీ, సాహసంతో జోక్యం చేసుకొనితెలివిగా రాజకీయ డ్రామాలాడి పూడిపర్తిలో నిప్పోటిగా తన అభ్యర్థిని గెల్పించు కున్నారు; పోలీసు పవరు, కాంట్రాక్టర్ల పర్సులు వివక్షలా రహితంగా వాడి, వియోజక వర్గంలోని తెలుగు వీరులందరినీ మొహరింప జేసి, ఓటు ఓటుగా సేకరించి ఈదగాలి సర్పంచ్ పదవి చేజిక్కించు కున్నారు. ఒక పెద్ద రాజకీయ కుటుంబం దెబ్బ తిన్నట్లయ్యింది. పాతికేళ్ల అవతల ఎవరికీ సాధ్యం కాని పని అది.




EICHER

మార్చి 10 తేది శుభారంభం

కంపెనీ వాహనములకు నెల్లూరు, ఒంగోలు, కడప జిల్లాలకు ఆథరైజ్డ్ డీలర్లుగా నియమింపబడి నందుకు సంతసిస్తున్నాము. మీకు కావలసిన ట్రక్కులు, బస్సులు, గూడ్స్ వాహనములకు వెంటనే సంప్రదించండి.

సాయికృష్ణ మోటార్స్

ప్లాట్ నెం.7, ఉడ్ కాంప్లెక్స్, వేదాయపాళెం

నెల్లూరు - 524 004, ఫోన్: 24113

80కి పైగా మోడల్స్‌లలో మీ అవసరాలకు సరిపడే నమ్మకమైన, దృఢమైన వాహనాన్ని ఎంచుకోండి.

బటర్ ఫ్లై మిక్సీ కొన్నవారికి కుక్కరు ఉచితం





బటర్ ఫ్లై మిక్సీ ISI మార్కుగల కార్డియల్/ భీమా/ఆక్మే కొనుగోలు చేయండి. 6 లీ. కుక్కరు (W.O.C) ను ఉచితంగా మీతోపాటు తీసుకొని వెళ్లండి.

(యీ అవకాశం స్టాకు ఉన్నంత వరకు మాత్రమే. త్వరపడండి)

GOWANI HOME APPLIANCES

KAPU STREET - NELLORE PH: 31311, 31086, 28201

గోడౌన్ బాడుగకు

మినీ బైపాస్ రోడ్డులో 2400 చ.అ. AC Sheet Roof కలిగిన గోడౌన్ బాడుగకు కలదు, సంప్రదించండి

Muralikrishna Transport

James Garden, Nellore-2

ఇల్లు అమ్మబడును

వివరాలకు

పి. శేషగిరి రావు

నెం.5వ క్రాస్ రోడ్, చంద్రమౌళి నగర్, నిప్పో ఎదురుగా, నెల్లూరు - 4

కళామందిర్ సంగీత, నృత్య, ఏకపాత్ర పోటీలు

స్థానిక లలిత కళా సంస్థ "కళామందిర్" (ర. నెం. 41/86) 168, 169, 170 వ కార్యక్రమాల సందర్భముగా జాతీయ స్థాయిలో ఈ పోటీలు నిర్వహించబడును. 1-3-97, శనివారము, ఏకపాత్రాభినయ పోటీలు మరియు తిరుపతి వారిచే నృత్య పోటీలు, మార్చి 2 మరియు 3 తేదీలలో సంగీత, నృత్య పోటీలు నిర్వహించబడును. నాటిక పోటీలు మాత్రము మే చివరి వారంలో నిర్వహించబడును.

దాతలకు మనవి : 1996 డిసెంబర్ 31వ తేది నాటకానికి పోవుచూ నెల్లూరు జిల్లా మనుబోలు వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన వారిలో ఒకరైన పేద కళాకారుడు హార్మోనిస్టు కీ.శే. టి. శ్రీనివాసులు, (ఉమ్మారెడ్డి గుంట,నెల్లూరు) వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయదలచినవారు 2-3-97 రాత్రి 8గం॥లకు నెల్లూరు టౌన్‌హాలులో కళామందిర్ కార్యక్రమంలో వారి కుటుంబానికి అందజేయగలరని మనవి.

నమస్కారములతో : శ్రీమతి టి. లక్ష్మిదాశరధి, మూలాపేట, నెల్లూరు-3.

MODERN SCHOOL

A NEW ERA IN EDUCATION

KIDS GALAXY

IN

MODERN SCHOOL

First Of Its Kind. Admissions Commenced for

PLAY CLASS, L.K.G. & U.K.G.

*No Donations This Year. Limited Seats.*



Saraswathi Nagar, Nellore-524 002, Ph: 27788

కుట్టి కాన్వెంట్ మరియు హైస్కూల్, భక్తవత్సల నగర్, నెల్లూరు - 4

పసిబిడ్డలకు కూడా వ్యక్తిత్వముంటుంది. వారికి ఇష్టము లేని పనిని వారితో చేయించలేము. వారి అభిరుచులకు అనుగుణముగా వారిని అభివృద్ధి చేసేదే నిజమైన విద్య. నిజానికి ఉన్నత విద్య కంటే శిశు విద్య ఎంతో క్లిష్టమైనది మరియు ఉత్కృష్టమైనది. గొప్ప అధ్యాపకులు కళాశాల స్థాయి కంటే ప్రాథమిక స్థాయిలోనే అవసరమని నా నమ్మకం. శిశు స్థాయిలో మనము వేసిన పునాదులే రేపటి పరిమళాల పౌర జీవితపు పూతోట

--- Young India పత్రిక నుండి మహాత్మాగాంధి

సేకరణ మరియు ఆచరణ: కుట్టి కాన్వెంట్ మరియు హైస్కూల్

ఉత్తమ విద్యా సేవలకు 1996వ సం.నకు నేషనల్ సాలిడారిటీ కమిటీ అవార్డు పొందిన సంస్థ

B.Ed., M.B.A., M.C.A., I.A.S., Preliminary Classes Started -- Director - Kutti College

# కళ్యాణమండపం పేరుతో కోట్లు చేసే స్థలం ధారాదత్తం

ఫత్తేఖాన్ పేట కూరగాయల మార్కెట్ స్థలంలో మాజీ జిప ఛైర్మన్ శ్రీ తేగా నారసింహా రెడ్డి గారు కళ్యాణ మండపం కట్టుకోవ డానికి సమ్మతించి చాలా పెద్ద తప్పు చేసింది నెల్లూరు మునిసిపాలిటీ. నేషనల్ హైవే నుంచి ఫత్తేఖాన్ పేటకు మలుపు తిరిగే కూడలిలో వుంది స్థలం. ఎకరా విస్తీర్ణం; ప్రక్కనే రెవిన్యూ పోరంబోకు 30 సెంట్లు కలుస్తుంది. స్థలం విలువే రెండు కోట్లు. ఇంత విశాలమైన స్థలం టౌన్‌లో మరెక్కడా మునిసిపాలిటీకి లేదు.

ఇంతటి విలువైన స్థలాన్ని కళ్యాణ మండపం వంటి పరిమిత ప్రయోజనం కల్గిన నిర్మాణాలకు వాడటమే తప్పు. అందులోనూ దాన్ని పూర్తిగా నారసింహా రెడ్డి గారి కుటుంబ పరం చేయడానికి సమ్మతి తెల్పడం మరీ పెద్ద నేరం.

ఈ స్థలంలో కళ్యాణ మండపం కట్టాలనే ప్రతిపాదన, ఎనిమిదేళ్ల క్రితమే - 1989లో వచ్చింది. అప్పుడాయన దానికి తాను రెండు లక్షలు విరాళంగా ఇస్తాననీ; తన పేరు పెట్టాలని ప్రతిపాదించారు. మునిసిపాలిటీ, ప్రభుత్వం కూడా అందుకను మతించాయి. అప్పుడే దీనిపై విమర్శ వచ్చింది. రెండు కోట్ల

> **మునిసిపాలిటీకి అంత వుదారత్వం ఎప్పటి నుంచి?**

విలువైన స్థలం, 10 లక్షల నిర్మాణ ఖర్చు మునిసిపాలిటీవి అయినప్పుడు కేవలం రెండు లక్షల విరాళం ఇచ్చేవారి పేరు పెట్టవలసిన అగత్యం ఏమి వుందని అందరూ ప్రశ్నించారు.

అప్పటి నుంచి పెండింగ్‌లో వున్న ఈ ప్రతిపాదనను ఇప్పుడు ఆచరణలోకి తెచ్చారు. తాను, తన భార్య కలిసి ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసేటట్లు; తమకు స్థలం అప్పచెప్తే, తామే కళ్యాణ మండపం పూర్తి ఖర్చు భరించేటట్లు; ఆ తర్వాత అది ఆ ట్రస్ట్ నిర్వహణలోనే వుండేటట్లు ప్రతిపాదించారు నారసింహా రెడ్డి గారు. 30 లక్షల వ్యయంతో ప్రజల కుపయోగపడే కళ్యాణ మండపం కట్టడం మంచిదే; కాని, ఈ ట్రస్టు ప్రతిపాదన ప్రకారం అది ఆయన కుటుంబ సంస్థ అవుతుందే తప్ప, మునిసిపలిటీ ఆస్తి కాదు. దానిపై పెత్తనం, ఆదాయం కూడా వారివే! వారి కుటుంబ సంపదగా పరిగణింపబడే కళ్యాణ మండపానికి రెండు కోట్లు విలువ చేసే మునిసిపల్ స్థలం ఎందుకు దానం చేయాలి? స్థలాలింత ఉదారంగా ఇచ్చేసే ఉద్దేశ్యం మునిసిపాలిటీకి కల్గితే ఇటువంటి

కొరవ 6 పేజీలో


కళ్యాణి A/C లో రోజూ 4 ఆటలు

## గోల్డ్‌చైన్ లక్కీడ్రా

మా షోరూంలో రూ.200లు కొనుగోలు చేసి ప్రతినెలా 1వ తేది జరిగే లక్కీడ్రాలో ఒక గోల్డ్ చైన్ గెలుపొందండి.

**జంటిల్‌మాన్**

KAC ప్లాజా, ఆర్.ఆర్. స్ట్రీట్, నెల్లూరు

అత్యుత్తమ కంటి అద్దములకు విచ్చేయండి



**INDIAN Opticals**

Opp. Pinakini Super Market, Trunk Road,
Nellore - 524 001

**Summer Special Glasses available**

## Excellent Coaching For

| | |
|---|---|
| S.S.C. | INTER |
| DEGREE | DIPLOMA |
| POLYTECHNIC (CEEP) | Pre-ECET |
| ECET-97 | APRJC |

English Grammar & Spoken with materials

## C.V.S. COACHING CENTRE

NEAR MAHALAKSHMI TEMPLE, CHAKALI STREET, NELLORE - 1

## శ్రీ కావ్య హోమియో క్లినిక్

**Dr. A. శ్రీధర్ రెడ్డి, DHMS.,**

మధురా స్వీట్స్ ఎదురుగా, బృందావనం, నెల్లూరు

( అన్ని రకముల వ్యాధులకు, ప్రత్యేక హోమియో చికిత్స కలదు )

## వారంవారం బంగారం

**ఎసిఎన్ ఛానల్ ప్రేక్షకులకు 'సువర్ణ' అవకాశం!**

ఈ కూపన్‌లో ప్రచురించిన ప్రశ్నకు సమాధానం తెల్పి కూపన్ కత్తిరించి మార్చి 31 తేది లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయండి; రెండు జతల బంగారు కమ్మలు బహుమతిగా గెల్చుకోండి. తే 9.3.1997 ది ఆదివారం మధ్యాహ్నం ప్రసారమైన తెలుగు చిత్రం సంగీత దర్శకుడు ఎవరు?

సమాధానం ______ కూపన్ నంబరు – 2

పేరు : ..........

చిరునామా : ..........

..........

వారం వారం బంగారం స్పాన్సరర్: ఎసిఎన్ ఫైనాన్స్

ఎసిఎన్ ఫైనాన్స్‌లో మీ పెట్టుబడి 5 సం.లలో మూడింతలు

## తలనొప్పిని తగ్గించుకోండి!

డాక్టర్ డి. సత్యనారాయణ, MD., DPM., FICP (USA)

తలనొప్పికి కారణాలు అనేకం! కారణం తెలుసుకోకుండా, వ్యాధి నిర్ణయం కాకుండా తరచూ అదే పనిగా నొప్పి మాత్రలు (Pain Killers) మ్రింగడం వలన తలనొప్పి తగ్గకపోగా అమూల్యమైన మూత్రపిండాలు దెబ్బతినవచ్చు (Analgesic Nephropathy) అదే విధంగా జీర్ణాశయంలో అల్సర్ ఏర్పడవచ్చు (Drug induced ulcer)

దీర్ఘకాలిక తలనొప్పికి ముఖ్యమైన కారణాలు: 1. Vascular Headache (రక్తనాళాలలో జరిగే మార్పుల వలన వచ్చే తలనొప్పి); 2. Migraine (పార్శ్వ తలనొప్పి); 3. Neuralgia (నరాల స్పందన వలన వచ్చే నొప్పి); 4. Tension & Muscular Headache (తలచుట్టూ వుండే కండరాలు బిగుసుకు పోవడం వలన వచ్చే తలనొప్పి)

**తలనొప్పికి ప్రత్యేక క్లినిక్ – సదుపాయాలు**

* 12 సం. పైగా జాతీయ, అంతర్జాతీయ అనుభవం * సమగ్రమైన పరీక్షలతో ఖచ్చితమైన వ్యాధి నిర్ణయం * ఆధునిక పద్ధతులతో (Computerise EMG Biofeed Back, Relaxometer, Muscle & Nerve Stimulator) సంపూర్ణమైన చికిత్స

**శ్రీ సాయిసత్య హాస్పిటల్** విజయమహల్ గేటు నుండి 3 వాకకు పొవుదారి, నెల్లూరు, ఫోన్: 26679

Issued to promote public awareness.

## ఉచితం! ఉచితం!! ఉచితం!!!

ధనార్జనే ధ్యేయంగా మారిన ప్రస్తుత వైద్యవనంలో ఓ తులసి మొక్క DADIMA'S CONCEPTS. మందులకి కూడా డబ్బు తీసుకోకుండా ఉచితంగా ఆరోగ్యం ప్రసాదిస్తోంది. రాష్ట్రంలో వేలాది మందికి శారీరక రుగ్మతలని దూరం చేస్తూ వారి ఆరోగ్యానందాలు ఇచ్చిన స్ఫూర్తితో నెల్లూరు జిల్లా ప్రజల ముందుకి వచ్చింది DADIMA'S CONCEPTS. 1962లో అమెరికాలో మొదలై 34 దేశాలలో విస్తృతంగా సేవలందిస్తున్న సంస్థ ద్వారా ఉచిత చికిత్స.

దృష్టి దోషాలు ( సైటు ) -- ఎసిడిటీ -- గ్యాస్ట్రిక్ ట్రబుల్ -- కీళ్ళనొప్పులు -- అల్సర్లు -- సైనసైటిస్ -- ఒబెసిటీ -- అన్ని ఎలర్జీలు -- బి.పి. -- చర్మవ్యాధులు

**జీవితాన్ని ఆరోగ్యవంతమైన మలుపు తిప్పుకోండి!!**

సంప్రదించు వేళలు 10 am - 1 pm, 4 pm - 8 pm

**DADIMA'S CONCEPTS**
A chain of health-care centres
D.No. 16-3/130, పోస్టాఫీసు ఎదురు వీధి, రామలింగాపురం, నెల్లూరు - 3

March 10వ తేదిలోపు మమ్మల్ని సంప్రదించండి

# కమల్ కూతురు పాట పాడింది!

"ఉల్లాసం" చిత్రంలో రాప్ పాట ఎవరిచేత పాడించడమా! అని దర్శక, నిర్మాతలు ఆలోచించి, బుర్రలు వేడెక్కించుకొని, చివరికి ఒకతన్ని సంప్రదించారు. "బాబోయ్! నేను పాడితే వినే వారెవరు?" అన్నాడతను. "అలా అనకండి. మీరు అప్పుడప్పుడు కూనిరాగాలు తీస్తుంటే విన్నాను. సూపర్‌గా పాడగలరన్న నమ్మకం నాకుంది. పాడి చూడండి. మీరు బాగా లేకపోతే తీసేస్తాం." అన్నాడు డైరెక్టరు. దాంతో అతను ఒకటికి రెండు సార్లు ఆలోచించి, "సరే - పాడుతా," అన్నాడు. అలాగే పాడాడు కూడా. పాడింది విని," అరె! నేనా ఇంత అమోఘంగా పాడింది! నా చెవులను నమ్మలేక పోతున్నాను. నా వృత్తిని మార్చి, ఇలా గాయకుడైతే ఇంకా బాగా ప్రకాశిస్తానేమో!" అన్నాడు. ఇంతకీ ఆ గాయకుడు ఎవరో కాదు; ప్రభుదేవ. అతనితో కలిసి ఆ పాటను కమలహాసన్ కూతురు శృతి పాడింది. సంగీత మిచ్చినది ఇళయరాజా కొడుకు కార్తీక్.

### ఐస్‌వాటర్

మధుర హిందీ గాయకుడు, చక్కని నటుడు స్వర్గీయ కిశోర్ కుమార్‌ను ఎవ్వరూ మరచి పోలేరు. కాస్తో కూస్తో తెలివి తేటలున్న వాడే. ఒకసారి బొంబాయిలోని ఏదో రికార్డింగ్ థియేటర్‌లో చూసేపుగా రిహార్సల్స్ చేస్తున్నాడు. "ఇంత అనుభవజ్ఞుడికి ఇన్ని రిహార్సల్స్ అవసరమా?" అని ఆ కొత్త నిర్మాతకు అనిపించక పోలేదు. కిశోర్‌కుమార్ ఇటూ అటూచూసి, "ఐస్‌వాటర్ కోసం వెళ్లిన మా మనిషి ఇంకారాలేదే" అని గొణుక్కున్నాడు. కాస్సేపటికి అతని కార్యదర్శి వచ్చి, "ఐస్‌వాటర్ అప్పుడే అందిందండి," అన్నాడు. "అలాగా ఇక రిహార్సల్స్ చాలు. వెంటనే టేక్‌కు వెళ్దాం," అరిచాడు కిశోర్. నిర్మాత దగ్గర్నుంచి పైకం అందగానే "ఐస్‌వాటర్ అందింది," అని అతని కార్యదర్శి పరిభాషతో సూచించే వాడన్నమాట!

### "బైభజరంగబలి"

"కథలో ఒక మలుపు మూలంగా అలీ ఆడదానిగా మారుతాడు. సీమంతం చేసుకోవలసి వస్తుంది. ఆ సీమంతాన్ని హీరో రాజేంద్ర ప్రసాద్ నిర్వహిస్తారు. ఇంద్రజ హీరోయిన్," అన్నారు టి. ప్రభాకర్. ఈయన దర్శకత్వం వహించిన "బైభజరంగభళి" చిత్రం మార్చిలో విడుదల చేయడానికి నిర్మాత సన్నాహాలు చేస్తున్నారు.

## నా వళ్లు చూపించవద్దు...ప్లీజ్!

కస్తూరి నటించిన ఒక తెలుగు చిత్రం తమిళంలో డబ్ చేయబడింది. ఆ చిత్రం తాలూకు స్టిల్స్‌లో తాను అర్ధనగ్నంగా కనిపించే స్టిల్స్ ఉంటే, "దయచేసి ప్రచురించకండి," అని ఆమె ప్రతి తమిళ పత్రిక కార్యాలయానికి ఫోన్ చేసింది. ఇటీవల, "తెలుగు ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా నేను అర్ధనగ్న దుస్తులతో కనిపించ వలసి వచ్చింది. కాని, తమిళనాడులో నేనింత వరకు అలాంటి దుస్తులలో నటించలేదు. తమిళ ప్రేక్షకులకు నా పట్ల కాస్త గౌరవ భావముంది. అంచేత! దయచేసి అలాంటి స్టిల్స్ ప్రచురించకండి," అని పదే, పదే వేడుకుందట. తమిళ డబ్బింగ్ చిత్రం పేరు "మిస్ మద్రాస్".

## అబ్బాస్ ప్రక్క నుంటే పొద్దే తెలియదట–సంఘవికి

"నా పక్కన హీరోగా నటించిన వారిలో అబ్బాస్‌కే నా ఓటు. అందగాడు. చురుకైన వాడు. అతనితో మాట్లాడ్తుంటె పొద్దు పోవడమే తెలీదు." అంటుంది సంఘవి.

### "ఒక చిన్నమాట"

జగపతిబాబు, ఇంద్రజ, రక్ష, అన్నపూర్ణ, పద్మ, సత్యనారాయణ నటిస్తున్న "ఒక చిన్నమాట" త్వరితగతిన తయారవు తుంది. మాటలు: దివాకర్‌బాబు. సంగీతం: రమణీ భరద్వాజ్. దర్శకత్వం: ముత్యాల సుబ్బయ్య.

### "సింగన్న"

"స్టీరింగ్ పట్టుకునే వ్యక్తి, స్టెన్‌గన్ పట్టుకుంటె - అనేది కథాంశం. ఇది ఒక లారీడ్రయివర్ ఆటో బయోగ్రఫీ. అతని జీవితంలోని కష్టాలు, సమస్యలు, పోరాటాలకు ఈ చిత్రం దర్పణం పడుతుంది," అన్నారు కాట్రగడ్డ ప్రసాద్. ఈయన సమర్పించే "సింగన్న" చిత్రంలో ఆర్. నారాయణమూర్తి, సంజయ్ భార్గవ్, అప్పారావు నాయుడు, ఆలపాటి లక్ష్మి, పి.వి. నరసింహారావు, గుణ, పూలప్రసాద్, తెనాలి శ్రీలక్ష్మి, శకుంతల" పాత్రధారులు. సంగీతం: వందేమాతరం శ్రీనివాస్.

చక్కని వ్రాతకు అందరూ మెచ్చిన
గోలన్
రీఫిల్స్ & పెన్స్
Mfd by: UNIVERSAL REFILL TRADING CO., NELLORE-2
Ph: 23179

18-20 సంవత్సరముల వయస్సుగల ఆడపిల్లలు కుల మత విచక్షణ లేక మా ఆధ్యాత్మిక ట్రస్టుకు శాశ్వత (జీవితాంతము) ట్రస్టీలుగా వుండుటకై కావలెను. వారి పేరనే ట్రస్టు రిజిస్టరు చేయబడి దాని ఆర్థిక వ్యవహారములకు వారే బాధ్యులుగా వుండవలెను. ద్యాన్సు సంగీతము నేర్చి, కనీసం 8వ తరగతి వరకైనా చదువుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వారు ఆజీవన బ్రహ్మచారిణీలుగా వుండిపోవలెను. భారత దేశమంతటను మరియు పాశ్చాత్య దేశముల యందు పర్యటించ వలసి యుండును. ఇందుకు మార్చి నెల పదవ తేదీలోగా సంప్రదించవలెను.
వివరాలకు
24/2489, బుక్కేమిట్ట, నెల్లూరు-3

## వారంవారం బంగారం

ఎసిఎన్ ఛానల్ ప్రేక్షకులకు 'సువర్ణ' అవకాశం!

ఈ కూపన్‌లో ప్రచురించిన ప్రశ్నకు సమాధానం తెల్పి కూపన్ కత్తిరించి మార్చి 31 తేది లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయండి; రెండు జతల బంగారు కమ్మలు బహుమతిగా గెల్చుకోండి. తే 16.3.1997 ది ఆదివారం ప్రసారమైన తెలుగు చిత్రం దర్శకుడు ఎవరు?

కూపన్ నంబరు – 3

సమాధానం

పేరు : ..............................

చిరునామా : ..............................

..............................

వారం వారం బంగారం స్పాన్సరర్: ఎసిఎన్ ఫైనాన్స్

రూ.50 వేలు ఆ పై మొత్తాలకు 24 శాతం వడ్డీ.

## గెల్చుకోండి బంగారం... ఎసిఎన్ గోల్డ్‌కూపన్ ద్వారా...

ఈ క్రింద కూపన్‌పై మీ అడ్రసు క్లియర్‌గా వ్రాసి ఈ కూపను పోస్టు బాక్స్ నెం.53, నెల్లూరు-1కి పోస్టు చేయండి లేదా క్రింద పేర్కొన్న ప్రదేశాలలోని గోల్డ్‌బాక్స్‌లలో వేయండి.

బహుమతి:-
**10 గ్రాముల బంగారు గొలుసు**

నెల నెలా, ప్రతినెలా ఈ పసిడి బహుమతి వుంటుంది.

**DROP THIS COUPON IN ACN GOLD BOX**

Operator Name MONTH ______
YEAR ______

NAME: ______

ADDRESS: ______

Phone:

AMOUNT Rs.

OPERATOR RECEIPT NO.

Signature

ఈ కూపను నెల్లూరు, కోవూరు పట్టణాలలోని కేబుల్ కనెక్షన్లు వున్న వారికి మాత్రమే 28.2.97 లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయవలెను.

## A Golden Finale to the Gorgeous Parade

స్త్రీల అందాన్ని పెంచే ఆభరణాలు, ముక్కుకు ముక్కెర, చెవులకు జూకాలు, కాళ్ళకు పట్టీలు, మెడలో చంద్రహారాలు, నడుముకు వడ్డాణం, చేతులకు స్వర్ణపు గాజులు వంటి విభిన్న ఆభరణాల తయారీలో స్త్రీల మనసులు చూరగొన్న ప్రఖ్యాత షోరూం



Shankarlal Jain Manilal Jain Narendra Jain

# జైన్ సిల్వర్ ప్యాలెస్

(గోల్డ్, డైమండ్ & జ్యూయలర్స్)

మండపాల వీధి, జైన్ దేవాలయం ప్రక్కన, నెల్లూరు, Ph: 31372, Fax: 31572

గోల్డ్ కూపన్ గెల్చుకొన్న చందాదారుడి నుంచి కనెక్షన్ ఫీజు వసూలు చేసిన కలెక్షన్ సిబ్బందికి రూ.1,116ల ప్రత్యేక బహుమతి వుంటుంది.

# రొయ్యల చెరువుల ధ్వంసం అధికారుల తరమౌతుందా?

రొయ్యల పరిశ్రమకు సంబంధించి సుప్రీం కోర్టు తీర్పు విషయంలో రైతుల్లో ఆందోళన, అధికారులలో అయోమయం పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. మార్చి 31 తేది వస్తున్నదంటే – అందరి గుండెలూ దడదడ కొట్టుకొంటున్నాయి. తమ జీవిత కాలపు ఆర్జనను, ఆస్తులను, పెళ్లాం మెడల్లోని నగలతో సహా పెట్టుబడి పెట్టి త్రవ్విన చెరువులను నాశనం చేసేస్తుంటే చూస్తూ వూరుకోవ డానికి ఏ రైతూ సిద్ధంగా లేడు. అట్లని అధికారులకూ ఇదేమీ సరదా కాదు. కాని తీర్పు పాటించకుంటే కోర్టు ధిక్కార నేరం పైన పడుతుందనే భయం వారిని గిలిపెడు తున్నది.

అయితే తీర్పు ప్రకారం చెరువులు ధ్వంసం చేయడం అధికారుల తరమౌతుందా అనేది ప్రశ్న. గ్రామాలకు వెళ్లినప్పుడు రైతులు తిరగబడితే ఏమి చేయాలనేది ఒక సమస్య అయితే – తీర్పులోని అంశాలను న్యాయపరంగా, చట్ట పరంగా అన్వయించి చూసినప్పుడు తలెత్తుతున్న సందేహాలు ఎవరు తీరుస్తారన్నది ఇంకొక సంశయం. పెద్ద కంపెనీలకు ఈ తీర్పు ఒక రకంగా సంతోషం కల్గించే విషయం. చాలా వరకు కంపెనీలు ఈ సాకుతో బ్యాంకులకు అప్పు లెగ్గొట్టేస్తాయి. వారేమీ ఆస్తులు తనఖా పెట్టరు కాబట్టి – బ్యాంకులూ వారినేమీ చేయలేవు. చిన్న రైతులదే సమస్యంతా! వారెట్టి పరిస్థితులలోనూ దీన్ని సహించలేరు.

**సుప్రీం కోర్టు తీర్పు కఠినంగా వున్నా అమలులో చాలా ఆటంకాలున్నాయి!**

తీర్పు అమలులో ప్రధానంగా ఎదురౌతున్న మీమాంస – హైటైడ్ లైన్ అంటే ఏది? దాన్ని ఎవరు నిర్ణయించాలన్న సంశయం. సిఆర్‌జెడ్ చట్టం ప్రకారం ఈ హైటైడ్ లైన్ నిర్ణయం చేయవలసింది సర్వేయర్ జనరల్ ఏర్పాటు చేసే డెమార్కేషన్ సంస్థ. 1991లోనే అటువంటి సంస్థ ఏర్పర్చాలని చట్టం చేసినా – అప్పటి వరకు అది ఏర్పడ లేదు; లైన్ నిర్ణయమూ జరగ లేదు. కలెక్టర్లు, ఎమ్మార్వోలు తమ ఇష్టం వచ్చిన గుర్తులు పెడుతున్నారు. ఇది చట్ట విరుద్ధం; తీర్పుకు కూడా వ్యతిరేకం. కాలువలు, నదులకు వంద మీటర్ల దూరం వరకు మాత్రమే సిఆర్‌జెడ్ నిబంధన వర్తిస్తుందని చట్టం పేర్కొంటున్నది; కాని ఎమ్మార్వోలు 500 మీటర్ల దూరం గుర్తులు పెడుతున్నారు. ఇదీ చట్ట విరుద్ధమే. ఈ రెండు విషయాలలో రైతులకు న్యాయం జరిగేందుకు రైతు సంఘం న్యాయ పర పోరాటం చేయవలసి వుంది!

* * *

నెల్లూరు రైతు సంఘం ప్రతినిధులు 27 తేది ఉదయం ఢిల్లీలో కేంద్ర న్యాయశాఖ మంత్రిని కలిశారు. రొయ్యల పరిశ్రమను వ్యవసాయంగా పరిగణిస్తూ చట్టం తేవడానికి డ్రాఫ్టరెడీ అయ్యిందని, కేంద్ర మంత్రి వర్గ సమావేశం ఆమోదానికి త్వరలో సమర్పిస్తున్నానని ఆయన వెల్లడించారట. తిరుపతి ఎమ్పీ శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం ఈ విషయం తెలియ జేశారు. ఇదొక రకంగా శుభవార్త.

# తెలుగు గంగ నీళ్లు నెల్లూరు మాగాణులను తడపడం నిజమేనా?

తెలుగు గంగ పథకం క్రింద నెల్లూరు జిల్లాకు నీరివ్వకుండా దాట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత విధానాలవ లంబిస్తున్నది. ఈ పథకం క్రింద జిల్లాలో రెండు లక్షలా 50 వేల ఎకరాలకు నీరివ్వాలి. కండ్లేరు రిజర్వాయర్ నిర్మించిన ఉద్దేశ్యం అదే! కాని రాష్ట్ర ప్రభుత్వం బ్రాంచి కాలువల త్రవ్వకం నిలిపి వేసింది. కాలువలు లేకుంటే రిజర్వాయర్ నిండా నీళ్లున్నా – పొలాలు బీడు పడతాయి. ఇంకొక ప్రక్క ప్రధాన కాలువ నుంచి బ్రాంచి కాలువలకు తూములు నిర్మించే విషయంలోనూ ఘోరమైన కుట్ర పన్నుతున్నారు.

బ్రాంచి కాలువలకు నీరు పారాలంటే ప్రధాన కాలువ అడుగు భాగం లెవల్‌కు తూము నిర్మించాలి. కాని ఆ లెవల్‌ను బెడ్ నుంచి 2.9 మీటర్లుగా నిర్ణయించిందట రాష్ట ప్రభుత్వం. అంటే కాలువలో 10 అడుగుల ఎత్తు నీరు పారి, దానిపై పొర్లితే తప్ప బ్రాంచి కాలువకు నీరెక్కవు. దీని అర్థం మద్రాసుకు పూర్తిగా నీరు అచ్చేసిన తర్వాత, అక్కడి రెగ్యులేటర్ మూసివేసి, కాలువలో నీటిమట్టం పెంచి, బ్రాంచి కాలువలకు నీరు వదలాలని; హైదరాబాద్‌లోని కోసలరాం అనే ఐఎఎస్ అధికారి పన్నిన కుట్ర ఇది. ఆయన తమిళుడు. జీతం ఇక్కడ తీసుకొంటున్నా అభిమానం అక్కడే వుంది; ప్రధాన కాలువ బెడ్ లెవల్ నుంచి బ్రాంచి కాలువలకు తూముల్లు కడితే – రేపు కరువు సమయంలో రైతులు మద్రాసుకు నీళ్లు అడ్డగించి తమ పొలాలకు పారించు కొంటారనే భయంతో ఈ ఉత్తర్వు జారీ చేయించారట ఆయన.

**రైతులు మేలుకోకుంటే నోట్లో మట్టే!**

దీనిపై రైతులు ఆందోళన జరప కుంటే, ఇప్పుడే కలదెలుసుకొని పోరాడ కుంటే ఆ తర్వాత విచారించి

కొరవ 7 పేజీలో


## 'చందన' సమ్మర్ కాటన్ శారీ మేళా!



వేసవి తాపాన్ని తట్టుకునే కాటన్ చీరలు.
అత్యంత తక్కువ ధరలకే అమ్మకం.
ఇదే చందన వారి వేసవి కానుక.

గాంధీ టెక్స్, కరిష్మా, రాజ్‌కమల్, కళాంజలి, కోటా, బెంగాలీ కాటన్ తదితర ప్రఖ్యాత కంపెనీలతో పాటు కాటన్ చీరలు వేలాది రకాలలో మిల్లు ధరలకే లభ్యం. ఈ అపూర్వ అవకాశం కొద్ది రోజులు మాత్రమే.

కంచి సొసైటీ పట్టు చీరలు, గిరిజ, అపూర్వ, ఐశ్వర్య, శ్రీమతి, ములాయ్ శిల్క్, కోరా, బైకోరా, కళాంజలి, గద్వాల్, వెంకటగిరి, పాటూరు, కంచి ప్రింట్ అత్యంత తక్కువ ధరలలో

**చుడీదార్స్ నిలయం చందన** **కంచిపట్టు చీరల ఖజానా**

మా జెంట్స్ మెగా షోరూంలో కనీవినీ ఎరుగని ధరలు, కనులు మిరుమిట్లు గొలిపే రకాలు మిల్లు ధరలకే అమ్మకం.

అత్యంత తక్కువ ధరలకే ప్రఖ్యాత మిల్లుల సూటింగ్ & షర్టింగ్ బిట్స్

హోల్‌సేల్ రేట్లకే రీటైల్ అమ్మకం చేసే ఏకైక సంస్థ

ఈ కూపన్ పూర్తి చేసి మార్చి 30వ తేది లోగా ఇవ్వండి. లక్కీ డ్రాలో ముగ్గురు విజేతలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా మూడు కాటన్ చీరలు పొందండి.

పేరు............................................

చిరునామా............................................

............................................

............................................

చందన®
శారీ మందిర్
ట్రంకు రోడ్డు, ఫోన్ 23420
నెల్లూరు


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Aruna Graphics, Nellore